


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 346 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ శుక్రవారం జులై 11 2025


## వెంటాడుతున్న ఏపీ లిక్కర్ స్కాం... విజయసాయిరెడ్డికి మళ్లీ నోటీసులు

ఏపీ లిక్కర్ స్కాం కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరోసారి నోటీసులు జారీ చేసింది. జులై 12వ తేదీన ఉదయం విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసులో ఆయన పాత్ర చాలా కీలకంగా ఉందని భావిస్తున్న సిట్, లోతుగా ప్రశ్నించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ కేసులో విజయసాయి రెడ్డి ఏ5 నిందితుడిగా ఉన్నారు. అయితే, తాను నిందితుడిని కాదని, కేవలం ఒక "విజిల్‌బ్లోయర్"నని ఆయన వాదిస్తున్నారు. గతంలో ఏప్రిల్ 18న ఒకసారి సిట్ విచారణకు హాజరైన ఆయనను అధికారులు సుమారు మూడు గంటల పాటు ప్రశ్నించారు. మద్యం విధానం, డిస్టిలరీ కంపెనీలు, నగదు లావాదేవీలకు సంబంధించి కీలక వివరాలు రాబట్టారు. హైదరాబాద్, విజయవాడలో జరిగిన రెండు సమావేశాల్లో తాను పాల్గొన్నట్లు అప్పట్లో ఆయన అంగీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాజ్ కసిరెడ్డి (ఏ1), మద్యం కంపెనీల నుంచి సుమారు రూ. 50-60 కోట్లు లంచంగా వసూలు చేసి, ఆ నిధులను విజయసాయి రెడ్డి సహా పలువురు ప్రముఖులకు బదిలీ చేసినట్లు సిట్ రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. హవాలా నెట్‌వర్క్ ద్వారా



ఈ ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అయితే, ఆర్థిక లావాదేవీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని విజయసాయి రెడ్డి చెబుతున్నారు. మరోవైపు, రెండు మద్యం సరఫరా కంపెనీలకు సిఫారసు చేసిన విషయాన్ని, వాటికి ఓ ఫార్మా సంస్థ నుంచి రూ. 100 కోట్ల రుణం ఇప్పించడంలో సహాయం చేశానని విజయసాయి రెడ్డి అంగీకరించారు. ఈ మొత్తం వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా మనీలాండరింగ్ నిరోధక చట్టం (%ూమీూా%) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. 2019-24 మధ్య జరిగిన మద్యం అమ్మకాల్లో అత్యధికంగా నగదు రూపంలోనే లావాదేవీలు జరగడంపై ఈడీ దృష్టి సారించింది

## దలైలామా వారసుడు చైనా నుంచి మాత్రం రాడు

### -: అరుణాచల్ ప్రదేశ్ సీఎం

టిబెటన్ల తదుపరి ఆధ్యాత్మిక గురువు దలైలామా ఎంపిక విషయంలో చైనాకు ఎలాంటి పాత్ర ఉండదని, దలైలామా వారసుడు చైనా నుంచి రాడని అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ తేల్చి చెప్పారు. భవిష్యత్తు దలైలామా స్వేచ్ఛా ప్రపంచం నుంచే వస్తారని, ప్రజాస్వామ్య విలువలు లేని చైనా ఈ ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఢిల్లీలో పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తదుపరి దలైలామా ఎంపిక ప్రక్రియపై చైనా చేస్తున్న వాదనలను పెమా ఖండూ తోసిపుచ్చారు. "చైనా ఈ విషయంపై ఎందుకు అభ్యంతరం చెబుతోందో నాకు అర్థం కావడం లేదు. దలైలామా వ్యవస్థ చైనాలో లేదు. దానిని ప్రధానంగా హిమాలయ ప్రాంతంలోని టిబెటన్ బౌద్ధులు మాత్రమే గుర్తిస్తారు. కాబట్టి ఇందులో చైనాకు ఎలాంటి పాత్ర లేదు," అని ఆయన అన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సూత్రాలను గౌరవించే దేశం నుంచే తదుపరి దలైలామా వస్తారని ఖండూ వివరించారు. ప్రస్తుత 14వ దలైలామా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని,



ఆయన 130 ఏళ్ల వరకు జీవిస్తారని ఆయనే స్వయంగా చెప్పారని పెమా ఖండూ గుర్తుచేశారు. దలైలామా దీర్ఘాయుష్షుతో ఉండాలని తామంతా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత దలైలామా కాలం చేసిన తర్వాతే, సుమారు 600 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయ పద్ధతుల ప్రకారం తదుపరి వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ మొదలవుతుందని ఆయన పేర్కొన్నారు

## సత్యసాయి మహా సమాధిని సందర్శించిన సీఎం చంద్రబాబు



సీఎం వెంట కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నాడు శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయాన్ని సందర్శించి, శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివరాల్లోకి వెళితే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ తన పర్యటనలో భాగంగా తొలుత కొత్తచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం, ఆయన నేరుగా పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు. అక్కడ ప్రశాంతి నిలయంలోని శ్రీ సత్యసాయి బాబా మహాసమాధి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మంత్రి నారా లోకేశ్ నివాళు లర్పించారు. ఈ పర్యటనలో పలువురు స్థానిక నాయకులు, అధికారులు కూడా పాల్గొన్నారు.

## నారా లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణలు చక్కని ఫలితాలను ఇస్తున్నాయి: పవన్ కల్యాణ్

### -కడప హైస్కూల్లో 'స్మార్ట్ కిచెన్' ఏర్పాటు

### -డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సొంత నిధులతో నిర్మాణం

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణలు చక్కటి ఫలితాలను ఇస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు మెరుగవుతున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకత్వంలో విద్యా వ్యవస్థలో వస్తున్న సానుకూల మార్పులకు కడపలో ఏర్పాటైన 'స్మార్ట్ కిచెన్' ఒక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. గతంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్నప్పుడు, జిల్లా కలెక్టర్ సూచించిన 'స్మార్ట్ కిచెన్' ఆలోచన తనను ఎంతగానో ఆకట్టుకుందని పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. బడి పిల్లలకు డొక్కా సీతమ్మ గారి పేరుతో పరిశుభ్రమైన, పోషకాలతో కూడిన భోజనం అందించాలనే లక్ష్యంతో ఈ కిచెన్ నిర్మాణానికి తన వ్యక్తిగత నిధులను అందించినట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ఈ 'స్మార్ట్ కిచెన్' నిర్మాణం పూర్తయిందని, ఇక్కడి నుంచే



నగరంలోని 12 పాఠశాలలకు ఆహారాన్ని సరఫరా చేస్తారని తెలిపారు. పోషకాహార నిపుణుల సలహాలతో, అనుభవజ్ఞులైన వంట సిబ్బంది ద్వారా రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందిస్తారని వివరించారు. ఈ 'స్మార్ట్ కిచెన్' రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బృహత్కార్యాన్ని దగ్గరుండి పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గారిని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు.

## షేక్ హసీనాను అప్పగించండి

### భారత్‌కు బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి



3

## మామిడి రైతులపై తప్పుడు రాతలు రాయడం సిగ్గుచేటు

మామిడి రైతుల సమస్యలపై నిరసన తెలుపుతున్న వారిని రౌడీషీటర్లుగా, అసాంఘిక శక్తులుగా చిత్రీకరిస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయనకు మద్దతిస్తున్న ఎల్లో మీడియా సంస్థలు మరింతగా దిగజారిపోయాయంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి, ఆ మీడియాకు ఉన్న బాధ్యతారాహిత్యం, తేలికభావం ఈ వక్రీకరణలతో బయటపడిందని మండిపడ్డారు.

**బంగారుపాళ్యం ఘటనపై వక్రీకరణలా?**

బంగారుపాళ్యంలో తాను చేపట్టిన పర్యటనకు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా, వందల మందికి నోటీసులు ఇచ్చి నిర్బంధించినా వేలాదిగా రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారని జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుపై రైతుల్లో ఉన్న ఆగ్రహాన్ని రాష్ట్రమంతా చూసిందన్నారు. ఈ క్రమంలో, తమకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని దేశం దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో కొందరు రైతులు రోడ్లపై మామిడికాయలు పోసి నిరసన తెలిపారని, దీనిని నేరంగా చూపిస్తూ రైతులను, వారికి మద్దతిస్తున్న ప్రతిపక్షాన్ని దొంగలుగా చిత్రీకరించడం సిగ్గుచేటని అన్నారు. "మామిడి రైతులకు కష్టాలే లేనట్టు, వారంతా ఆనందంతో కేరింతలు కొడుతున్నట్టు మీరు రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఇంతకన్నా నిస్సిగ్గుతనం ఉంటుందా? పాలకుడినని చెప్పుకోవడానికి చంద్రబాబుకు, పత్రికలమని చెప్పుకోవడానికి మీ ఎల్లో మీడియాకు సిగ్గుండాలి?" అని జగన్ తీవ్ర స్వరంతో ప్రశ్నించారు.

**మీ చర్యలే నష్టాలకు నిదర్శనం**

మామిడి రైతులు నిజంగా కష్టాల్లో లేకపోతే, ప్రభుత్వం ఎందుకు కిలోకు రూ.4 ఇస్తామని ప్రకటించిందని జగన్ నిలదీశారు. ఫ్యాక్టరీలు కిలో రూ.8 చొప్పున కొనాలని దొంగ ఆదేశాలు ఎందుకు జారీ చేశారని ప్రశ్నించారు. తన పర్యటన ఖరారు కాగానే వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని ఢిల్లీకి ఎందుకు పంపారని అడిగారు. కర్ణాటకలో కిలో మామిడిని రూ.16 కనీస మద్దతు ధరకు కొంటామని కేంద్ర ప్రభుత్వం, ఎన్డీయే భాగస్వామి జేడీఎస్ నేత కుమారస్వామికి లేఖ రాయడాన్ని ఆయన గుర్తుచేశారు. "ఒకవైపు రైతులు నష్టపోతున్నారని మీరే అంగీకరిస్తూ, ఆ నష్టాన్ని మేం ఎత్తిచూపితే మాపై, రైతులపై ఈ దౌర్భాగ్యపు మాటలు, రాతలు ఎందుకు?" అని జగన్ నిలదీశారు.

**మా పాలనతో పోల్చుకోండి**

గత ఏడాది తమ ప్రభుత్వ హయాంలో మామిడికి కిలోకు రూ.25 నుంచి రూ.29 వరకు ధర లభించిందని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ధరలు దారుణంగా పడిపోయాయని జగన్ విమర్శించారు. ప్రతి ఏటా మే 15లోగా తెరుచుకోవాల్సిన పల్ప్ ఫ్యాక్టరీలను నెలరోజులు ఆలస్యంగా, అదీ కొన్నింటిని మాత్రమే ఎందుకు తెరిచారని ప్రశ్నించారు. "మీ గల్లా ఫ్యాక్టరీకి, మీ శ్రీని ఫుడ్స్‌కు మేలు చేయాలన్న ఉద్దేశంతోనే ఉద్దేశపూర్వకంగా దోపిడీకి ఆస్కారం కల్పించడం లేదా?" అని ఆయన ఆరోపించారు. కిలోకు రూ.2.5 నుంచి రూ.3కు రైతులు అమ్ముకుంటున్న దయనీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ, దీనిపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

**అన్ని పథకాలకూ మంగళం పాడారు**

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వరి నుంచి మామిడి వరకు ఏ పంటకూ కనీస మద్దతు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. తమ హయాంలో రూ.3 వేల కోట్లతో ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధితో రూ.7,800 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్నామని, ఈ ప్రభుత్వం ఆ పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత పంటల




బీమా వంటి పథకాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఆర్బీకేలు, ఈ-క్రాప్, టెస్టింగ్ ల్యాబ్‌ల వంటి వ్యవస్థలను నిర్వీర్యం చేసి రైతులకు అండగా ఉండే ప్రతి కార్యక్రమాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని రైతులకు తోడుగా నిలబడాలని చంద్రబాబుకు జగన్ హితవు పలికారు.




## ప్రతి విద్యార్థి తన తల్లి పేరిట మొక్కలు నాటి కాపాడాలి....

అక్షరవిజేత ,భీమవరం :

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా కెఎజె ప్రసూన అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ ను నిషేధించాలి - మొక్కలను నాటాలాంటూ ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసూన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకం నిత్య జీవితంలో ఒక భాగమైందని, ఏ ఇంట్లో చూసినా ఇవి ఎక్కువగా కనబడుతున్నాయన్నారు. కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పు కలిగించే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించేందుకు ప్రతిఒక్కరూ పాటుపడాలని, ఇందుకు అనుగుణంగా మార్పు మన నుంచే మొదలు కావాల న్నారు. ప్రతి విద్యార్థి తన తల్లి పేరిట మొక్కలు నాటి కాపాడా లన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ డా కే శ్రీనివాసరావు, యూజీసీ కో ఆర్డినేటర్ డా అరవింద స్వామి, లైబ్రేరియన్ డా నరసింహ మూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరి దేవికి నవర్చన....

అక్షరవిజేత,భీమవరం :

గురు పౌర్ణమి సందర్భంగా భీమవరం మెంటేవారి తోట లోని శ్రీబాల త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నవర్చన, చండీ హెూమం గురువారం నిర్వహించారు. ఆలయ అభి వృద్ధి కమిటీ ఆధ్వర్యంలో లీల శివ ధనరాజ్ (నాని), తోట కూర కృష్ణ ఫణి లక్ష్మీ దంప తులచే అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి కుంకుమ పూజలను నిర్వహించారు. అ నంతరం అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు.



## గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట

గురుపౌర్ణమి చాలా విశేషమైన రోజని, ఈనాడు మహర్షులు.. యోగులు.. తపస్సంపన్నులతో పాటు విద్యనేర్పిన గురువుల్ని స్మరించుకోవడం వీలైతే వారిని పూజించడం వల్ల సద్గతులు ప్రాప్తిస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. విద్యనేర్పిన గురువుల్ని గౌరవించలేని వారు జీవితంలో ఎప్పటికీ రాణించలేరన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా స్థానిక పురుషోత్తమపట్నంలోని సాయిబాబా మందిరంలో గురువారం జరిగిన ప్రత్యేక పూజల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాల్ని పరిశీలించిన ఎమ్మెల్యే భక్తులతో కలిసి సాయినాథుని పల్లకీ సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి భక్తులకు స్వయంగా వడ్డించారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు డి ఆర్ ఎన్ ఎస్ విద్యార్థి

అక్షర విజేత చిలకలూరిపేట

స్థానిక డి ఆర్ ఎన్ ఎస్ సి వి ఎస్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న డి రాజా రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత తెలిపారు . ఇటీవల జరిగిన పల్నాడు జిల్లా ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరచటం వలన పల్నాడు జిల్లా జట్టుకు ఎంపిక చేశారని , ఈనెల 12 నుండి అనంతపురం జిల్లా కదిరి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యా సంఘం అధ్యక్షులు తేళ్ళ సుబ్బారావు , ఉపాధ్యక్షులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు , సెక్రెటరీ ఎం శివానంద కుమార్ , జాయింట్ సెక్రెటరీ బేతంచెర్ల కోటేశ్వరరావు , ట్రెజరర్ బచ్చు రామలింగేశ్వర రావు , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరా సుజాత విద్యార్థి డి రాజా, పిడి ప్రవీణ్ ను అభినందించారు .





## పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం మరువలేనిది - గుబ్బా రాంబాబు.



అక్షర విజేత / బుట్టాయగూడెం.

పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేట ప్రభుత్వ పాఠశాల నందు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.%వా% నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు గుబ్బా రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి ఎల్ ఎన్ డి పేట పాఠశాలలో 8వ తరగతి క్లాసులు నిర్వహించడం జరుగుతుందని, గత ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను నిర్లక్ష్యం చేసినప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 13 మంది ఉపాధ్యాయులను నియమించిందని వారి సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామ పెద్దల సహకారంతో మూడు లక్షల రూపాయలు షెడ్డు నిర్మించడం జరిగిందని, దానికి కావలసిన కరెంటు మరియు ఫ్యాన్లు ఇతర సామాగ్రి అందిస్తామని గ్రామస్తులు చెప్పడం ఎంతో సంతోషదాయకమని గుబ్బా రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు జిల్లా సత్యనారాయణ , జనసేన నాయకులు కొల్లూరు శ్రీనివాసరావు , ఏఎంసీ చైర్మన్ సీతా రాంబాబు , బారే మా సాహెబ్ , మౌత్ సుబ్బారావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్టుదలతో చదవాలి..

### -ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి.



అక్షరవిజేత మాడుగుల

ప్రతి విద్యార్థి పట్టుదలతో విద్యనభ్య సించాలని మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యుడు బండారు సత్యనారాయణ%అ%మూర్తి.పిలుపునిచ్చారు. గురువారం మండలంలో కింతలి జిల్లాపరిషత్ హైస్కూల్ లో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే బండారు ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకొని. చదువుకోవాలని సూచించారు. అప్పుడే ఏదైనా సాధించగలరని చెప్పారు. కార్పొరేట్ స్కూల్ కి దీటుగా ప్రభుత్వ ఈ పాఠశాలలొ అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసి రకం బ్యాగులు పంపిణీ చేసారని. విమర్శించారు.ప్రస్తుతం విద్యశాఖ మంత్రి నారా లోకేష్. సారద్యంలో నాణ్యమైన బ్యాగులు విద్యా ర్థుల కు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్. విద్య శాఖ మంత్రి నారా లోకేష్. ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కొనియాడారు.ఈ కార్యక్రమం లొ గ్రామ సర్పంచ్. మైచర్ల భవాని సన్యాసిరావు. ప్రధానోపాధ్యాయులు ఎస్ ప్రభాకర్. స్కూల్ కమిటీ చైర్మన్ మైచర్ల సత్యం నాయుడు. తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా గురుపౌర్ణమి మహెూత్సవం..



అక్షర విజేత మాడుగుల

మాడుగుల లొ వెంచేసి యున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలొ గురు పౌర్ణమి మహెూత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ మద్దుల సత్యనారాయణ (బాబురావు) గౌరవ అధ్యక్షులు శ్రీనాధు శ్రీనివాసరావు. ఆలయ కమిటీ అధ్యక్షులు మండల సత్యజిత్ రాయ్ ( సతీష్ ) మహిళా అధ్యక్షురాలు దొడ్ల సుబ్బా రత్నమ్మ. పర్యవేక్షణ లొ ప్రజల సహకారంతొ మహెూత్సవం కన్నులు పండుగ గా సాగింది ఈ సందర్భంగా తెల్లవారు గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించారు. అలాగే ఆలయంలో కాగడహారతి. మృతంజయ హెూమం. పంచామృతాభిషేకం. షిర్డీసాయి సత్యవ్రతాలతొ పాటు మధ్యాహ్నం భారీ అన్న సమారాధన. నిర్వహించారు ఈ అన్న సమారాధన కార్యక్రమానికి అధిక సంఖ్య లొ భక్తులు తరలివచ్చి బాబా వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం గ్రామంలో సాయి బాబా పల్లకి ఊరేగింపు నిర్వహించారు. అలాగే రాత్రి ఆలయంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.జై సాయిరాం. జై జై సాయిరాం అను నామ సంకిర్తలతో పుర వీధులు మార్మోగాయి.

# విద్యతో పాటు వినయం..విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ : ప్రత్తిపాటి

**- విద్యార్థుల భవిష్యత్ కోసమే ప్రభుత్వం తల్లికి వందనం, మధ్యాహ్నభోజనం ప్రవేశపెట్టింది : ప్రత్తిపాటి.**

**- రాష్ట్ర విద్యార్థులు చదువతో పాటు అన్నిరంగాల్లో రాణించాలన్నదే లోకేశ్ లక్ష్యం : ప్రత్తిపాటి**

**- తమ పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్నా విద్యార్థులు తన దృష్టికి తీసుకురావచ్చు : ప్రత్తిపాటి**

**- గణపవరం జడ్పీ హైస్కూల్, శ్రీ శారదా హైస్కూల్లో పేరెంట్స్ %-% టీచర్స్ మెగా మీట్ లో పాల్గొన్న ప్రత్తిపాటి.**

అక్షర విజేత గణపవరం

రాష్ట్ర విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్న సదుద్దేశంతోనే కూటమిప్రభుత్వం రాష్ట్ర విద్యారంగాన్ని కొత్తపుంతలు తొక్కిస్తోందని, నూతన విద్యాప్రమాణాలతో విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. విద్య ఒక్కటే ముఖ్యం కాదని.. వినయం విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ హైస్కూల్, పట్టణంలోని శ్రీ శారదా జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన పేరెంట్స్ %-% టీచర్స్ మెగా మీట్ (తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం) లో పాల్గొన్నారు.

**విద్యార్థులు..తల్లిదండ్రులకు తల్లికివందనం గురించి వివరించిన ప్రత్తిపాటి**

తొలుత గణపవరం జడ్పీ హైస్కూల్ కు వెళ్లిన ఆయన అక్కడ దాతల సహకారంతో రూ.35లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రహారీ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థుల..తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశంపై ప్రభుత్వ పనితీరు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేపట్టిన సంస్కరణలపై చర్చించారు. తల్లికి వందనం సాయంపై తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ పథకం యొక్క లక్ష్యాన్ని వారికి వివరించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రధాన వేదికపై నుంచి విద్యార్థులు...తల్లిదండ్రులు... గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**రాష్ట్ర విద్యార్థుల్ని ఉన్నత స్థానాల్లో ఉండాలన్నదే లోకేశ్ లక్ష్యం**

ఏపీ విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాల్లో కూడా ఉన్నతంగా రాణించి, మంచి గుర్తింపు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్న సదాశయంతో లోకేశే విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. గురుపౌర్ణమి నాడు విద్యార్థులు.. గురువులు, తల్లిదండ్రుల్ని పూజించి వారి గొప్పతనం తెలుసుకోవాలన్న మంచి ఆలోచనతోనే లోకేశ్ ఈ కార్యక్రమం చేపట్టాడన్నారు.

**బిడ్డల చదువుల కోసం తల్లిదండ్రులు పడే కష్టాల్ని చూసే**



**కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టింది**

తమ బిడ్డలకు మంచి భవిష్యత్ అందించాలనే సదుద్దేశంతో తల్లిదండ్రులు నాణ్యమైన విద్యకోసం వేలు..లక్షలు ఖర్చుచేస్తూ ఆర్థికంగా ఇబ్బందులపాలవుతున్నారని, వారి కష్టం గమనించే కూటమిప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన ప్రవేశపెట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. తల్లిదండ్రుల ఆర్థిక సమస్యలకు కాస్త అయినా అండగా నిలవాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.13వేల ఆర్థిక సాయాన్ని తల్లులకు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. బిడ్డల కడుపు నింపడం కోసం తల్లిదండ్రులు ఇబ్బందిపడకూడదని నాణ్యమైన భోజనాన్ని కూడా ప్రభుత్వమే అందిస్తోందన్నారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల కష్టంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకొని పేరుప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు. కేవలం గణపవరంలోని





విద్యార్థులకే ప్రభుత్వం రూ.2,52,70,000లతల్లికి వందనం ఆర్థిక సాయం అందించిందని ప్రత్తిపాటి చెప్పారు.

తాము చదువుకునే పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులున్నా విద్యార్థులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు బాగా పాఠాలు చెప్పకపోయినా.. తాగునీరు, మరుగుదొడ్లు, భోజనంలో ఏమైనా సమస్యలున్నా వెంటనే స్థానిక ఎమ్మెల్యేనైన నాకో.. మండల, జిల్లాస్థాయి అధికారులకో తెలియచేయాలన్నారు.



# ప్రతిష్టాత్మకంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం...

### -క్రమశిక్షణతో విద్యార్దులు విద్యను అభ్యసించాలి....

### -పిల్లల భవిష్యత్ కోసం బడి వైపు ఒక్క అడుగు వేసి తల్లి దండ్రులు ఆలోచించాలి .. ఎమ్మెల్యే అంజిబాబు...

అక్షరవిజేత ,భీమవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తుందని, పిల్లల భవిష్యత్ కోసం బడి వైపు ఒక్క అడుగు వేసి తల్లిదండ్రులు ఆలోచించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం చిన అమిరంలోని జెడ్పీ హైస్కూల్, పట్టణంలోని ఏఆర్ కేఆర్ మున్సిపల్ హైస్కూల్, శశి మెరిట్ స్కూల్, సిఎస్ఎన్ స్కూల్లో గురువారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పట్టుదల క్రమశిక్షణతో విద్యార్దులు విద్యను అభ్యసించాలని, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం ద్వారా విద్య ప్రమాణాలు మరింత మెరుగవుతాయని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లను



నేర్చుకోవాలని, కూటమి ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. సమాజ నిర్మాణంలో పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా విద్యా వ్యవస్థను సమర్థంగా ముందుకు తీసుకెళ్తామని, మెగా



టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ వంటి కార్యక్రమాలు పిల్లల సమగ్ర అభివృద్ధికి బలమైన వేదికలుగా నిలుస్తున్నయన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, కూటమి నాయ కులు కార్యకర్తలు అభిమా నులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ పెన్సింగ్ టోర్నమెంట్ కు ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే అంజిబాబు అభినందనలు....

### -ఇద్దరు విద్యార్థులకు రూ 40 వేలు ప్రోత్సాహ బహుమ తులు అందజేత....

అక్షరవిజేత,భీమవరం :

ఇంటర్నేషనల్ పెన్సింగ్ టోర్నమెంట్ కు భీమవరం విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వించదగ్గ విషయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. ఆగస్టు 1వ తేదీన థాయిలాండ్ లో జరిగే ఈ ఇంటర్నేషనల్ పెన్సింగ్ టోర్నమెంట్ కు ఇద్దరు భీమవరం విశ్వకవి స్కూల్ విద్యార్థులు ఎంపికైయ్యారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఎంపికైన విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించి ఒక్కొక్కరికి రూ 20 వేలు చొప్పున ప్రోత్సాహ బహుమతులను అందించారు. స్కూల్ డైరెక్టర్ పొట్లూరి రఘుబాబు మాట్లాడుతూ ఏపీ స్టేట్ చైల్డ్ అండర్ -10 బాలుర



విభాగంలోఎం హర్షిత్ శ్రీవర్మ (3వ తరగతి), బాలికల విభాగంలో కె అన్య బెన్ (4వ తరగతి) స్టేట్ ద్వితీయ స్థానం, మహారాష్ట్ర నాసిక్ లో జరిగిన ఆలిండియా పెన్సింగ్ అండర్ - 10 లో సిల్వర్ మెడల్ తోపాటు ద్వితీయ స్థానం సాధించి ఆగస్టు 1న థాయిలాండ్ లో



జరిగే ఇంటర్నేషనల్ పెన్సింగ్ టోర్నమెంట్ కు అర్హత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, విజ్జురోతి రాఘ వులు, రామాయణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల అందరికీ పథ కాలుతోట సీతారామలక్ష్మి...

అక్షరవిజేత,భీమవరం:
భీమవరం పట్టణ 37వ వార్డు టిడిపి కమిటీ ఆధ్వర్యంలో యాదవుల వారి వీధిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన భీమవరం టిడిపి ఇన్చార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వస్తున్నామని అర్హులైన లబ్ధిదారులకు నివాస స్థలాలు గృహాలను మంజూరు చేస్తు అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఎన్డీఏ కుటమి యాడాదీపాలనపై మీయొక్క అభిప్రాయాలు మీసమస్యలను తెలుసుకోవడానికి ఇంటింటికి వస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు వెంద్ర శ్రీనివాస్ క్లస్టర్ కన్వీనర్ పొత్తూరి బాపిరాజు గౌడ,రజక



కార్పొరేషన్ డైరెక్టర్లు పామర్తి వెంకటరామయ్య ఉప్పులూరి చంద్రశేఖర్ వార్డు కమిటీ నాయకులు కోరిపల్లి శ్రీనివాస్ చొడిశెట్టి నారాయణస్వామి పివిటి ములుగుర్తి శ్రీనివాస్ తుమ్మిడి సుబ్బారావు అదవికోలను రాంబాబు ములుగుర్తి శివాని వీరవల్లి భార్గవ్ చల్లబోయిన కిరణ్ కుమార్ మద్దుల మూర్తి చించి నక్క సూర్యచంద్ర చించినాడ శ్రీనివాస్ కె.వెంకటేశ్వరరావు ఎండి.నౌషాద్ ఎండి.షాబు తదితర నాయకులు వార్డ్ కమిటీలా అధ్యక్ష



కార్యదర్శులు క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు కోకన్వీనర్లు పాల్గొన్నారు. భీమవరం టౌన్ టిడిపి 8వ క్లస్టర్ సమావేశంలో పలు అభివృద్ధి అంశాలు సమస్యలను తెలుసుకుని ఫోన్ యాప్ నందు నమోదు చేశారు. 34 వార్డ్ నుండి 39 వ వార్డు వరకు 17 బూత్ కన్వీనర్లును. కొ-కన్వీనర్లును నియమించి ఇంటింటికి ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామని తెలిపారు.

## షేక్ హసీనాను అప్పగించండి:

భారత్‌లో ఆశ్రయం పొందుతున్న తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాను వెంటనే తమకు అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం మరోసారి విజ్ఞప్తి చేసింది. ఈ విషయంలో భారత్ తన మనస్సాక్షితో వ్యవహరించి సముచిత నిర్ణయం తీసుకోవాలని సూచించింది. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ కార్యాలయం ఈ మేరకు సామాజిక మాధ్యమం ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. "షేక్ హసీనాను అప్పగించాలని మేం పదేపదే అభ్యర్థిస్తున్నప్పటికీ, భారత్ నుంచి స్పందన కరవైంది. ఈ అంశాన్ని మరింత జాప్యం చేయడం సముచితం కాదు" అని యూనస్ ప్రభుత్వం ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్ర నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి భారత్ వంటి ప్రజాస్వామ్య దేశం ఆశ్రయం కల్పించడం సబబు కాదని హితవు పలికింది. చట్టం ముందు ఎంతటి శక్తిమంతులైనా సమానులేనని, బాధితులకు న్యాయం జరగాల్సిందేనని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పౌరులను ఉద్దేశపూర్వకంగా హత్య చేసిన వారిని ప్రాంతీయ బంధాలు లేదా రాజకీయ నేపథ్యం కాపాడలేవని తేల్చి చెప్పారు. చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్య సమగ్రత వంటి ఉమ్మడి విలువల పట్ల భారత్ గౌరవం ప్రదర్శించాలని యూనస్ ఆ ప్రకటనలో కోరారు. గత సంవత్సరం విద్యార్థుల ఆందోళనల కారణంగా అధికారం కోల్పోయిన షేక్ హసీనా, ఆగస్టు 5 నుంచి భారత్‌లో తలదాచుకుంటున్నారు. నిరసనల సందర్భంగా ఆమె పార్టీ అవామీ లీగ్ మద్దతుదారులు, మైనారిటీ వర్గాలపై దాడులు జరిగాయి. ఈ అల్లర్లలో దాదాపు 1400 మంది మరణించారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. అనంతరం బంగ్లాదేశ్‌లో అధికారంలోకి వచ్చిన యూనస్ ప్రభుత్వం, హసీనాపై హత్యతో సహా పలు కేసులు నమోదు చేసింది. ఇదివరకే ఒక కోర్టు ధిక్కరణ కేసులో అక్కడి అంతర్జాతీయ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. ఈ నేపథ్యంలో ఆమెను స్వదేశానికి రప్పించేందుకు బంగ్లా ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

# నారాయణలో ఘనంగా ఆత్మీయ సమావేశం....

అక్షరవిజేత,భీమవరం:
జూలై 10 నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గురు వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నిర్వ హిస్తున్న ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్ మీటింగ్ 2.0 ను ఏజీఎం రామిరెడ్డి , ఆర్ఐ కృష్ణ కిషోర్ అధ్యక్షత న ఘనంగా నిర్వహించారు. ఈ మెగా పేరెంట్ మీటింగ్ లో తల్లికి వందనం - దాని ప్రయోజనం , పిల్లలకు విద్య యొక్క ఆవ శ్యకత గురించి ఏజీఎం రామి రెడ్డి , ఆర్ఐ కృష్ణ కిషోర్ , ప్రిన్సి పల్ రామకృష్ణ వివరించారు . పేరెంట్స్ కు వివిధ రకాల గేమ్స్ నిర్వహించి, దానిలో విజేతల కు బహుమతులను అంద జేశారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో వారి పిల్లల యొక్క చదువు గురించి చర్చించి, వారి అభిప్రాయాల ను తెలియచేశారు. ఈ కార్యక్ర మానికి ఏజీఎం రామిరెడ్డి , ఆర్ఐ కృష్ణ కిషోర్ అధ్యక్షత వహించారు. ప్రతీ నెలా జరిగే పేరెంట్ మీటింగ్ కంటే ఈ మెగా పేరెంట్ మీటిం గుకు ఎక్కువ సంఖ్యలో పేరెం ట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేసినం దుకు ప్రిన్సిపల్ రామకృష్ణ , ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం హర్షం వ్యక్తం చేశారు.






# కనకదుర్గమ్మ అమ్మవారికి 108 కేజీల ఆషాఢ మాస సారే...



అక్షరవిజేత ,భీమవరం :
భీమవరం - శ్రీరాంపురం రోడ్డులోని శ్రీజగన్మాత కనక దుర్గ అమ్మవారికి గురు పౌర్ణమి సందర్భంగా ఆషాఢ మాస సారే అందించారు. ఆలయ అర్చకులు బ్రహ్మజ్యోసుల సుబ్రహ్మణ్యం, బ్రహ్మజ్యోసుల ప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, కుంకుమ పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులు ఆలయ కమిటీ సహకారంతో 108 కేజీల స్వీట్స్, పండ్లు, పూలతో అమ్మ వారికి సారే అందించారు. ఆల య ప్రాంగణం నుంచి పట్టణ వీధిలో మహిళ భక్తులు సారే తో ఊరే గింపు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో వేద పండితులచే చండీ హెూమం నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు.

# ప్రతి ఒక్కరూ భగవంతుడి సేవ చేయాలి....

### శ్రీషిరిడి సాయిబాబా రథ మందిరంలో గురు పౌర్ణమి మహెూత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు....





అక్షరవిజేత,భీమవరం : మానసిక ఒత్తిడిని దూరంచేసి ప్రశాంతతనిచ్చేది ఆధ్యాత్మిక చింతన అని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా 36వ వార్డు బైపాస్ రోడ్డులోని శ్రీషిరిడి సాయిబాబా రథ మందిరంలో గురు పౌర్ణమి మహెూత్సవాలను ఎమ్మెల్యే అంజిబాబు పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ముందుగా బాబావారికి పంచామృతాలతో అభిషేకాలు, లక్ష్మీ గణపతి హెూమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవంతుడి సేవ చేయాలని, తద్వారా మోక్షం లభిస్తుందని, బాబావారి ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని కోరుకుంటు న్నానని అన్నారు. శ్రీషిరిడి సాయిబాబా రథ మందిర ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు, అధ్యక్షులు చల్లా రాము మాట్లాడుతూ ఈనెల 17న అన్న సమారాధన జరుగు తుందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు బాబావారిని దర్శించు కున్నారు. కార్యక్రమంలో బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, చింతలపాటి బంగార్రాజు, చెరుకువాడ రంగసాయి,ఎంవి రమణ, యాసా అనిల్, కొప్పర్తి కోటి, యడ్లపల్లి రాంబాబు, మాదాసు బాబీ, వెంకటరత్నం, కొప్పినిడి బాబీ, గణేష్ వర్మ, మదాసు సాయి, గంటా శివ, మహిళ భక్తులు పాల్గొన్నారు.

## టిటిడి జేఈఓ వెంకయ్య చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ దివ్య గోపీనాథ్, రామకృష్ణుడు.




అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ,ప్రభుత్వ విఫ్ యనమల దివ్య గోపీనాథ్ లు తిరుమల చేరుకున్నారు. రేపు శ్రీ వారిని దర్శించుకోనున్నారు. తిరుమలకు వచ్చిన యనమల రామకృష్ణుడు యనమల దివ్యగోపీనాథ్ లను టీటీడీ జేఈవో వెంకయ్య చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు .

# తుండ్రురు జడ్పీ హైస్కూల్ నందు ఘనంగా మెగా పేరెంట్ పేరెంట్స్ టీచర్స్ అవగాహన సదస్సు....

అక్షరవిజేత,భీమవరం:
భీమవరం మండలం తుండ్రురు జడ్పీ హైస్కూల్ నందు మెగా పేరెంట్ పేరెంట్స్ టీచర్స్ అవగాహన సదస్సు ను గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు కే ఎస్ సి హెచ్ సాయి రాం మరియు గ్రామసర్పంచ్ ఆరేటి సత్యవీరస్వామి నాయు డు వీర తదితర నాయకులు మాట్లాడుతూ బడి నుంచి ఇంటికి వచ్చిన తరువాత తల్లిదండ్రులుగా మీ పిల్లల విద్యాభివృద్ధికై మీ సహ కారం ఎంతైనా అవసరం. అం దుకు అనుగుణంగా మీరు చేయవ లసిన కొన్నిపనులుమీ పిల్లలు బడి నుంచి ఇంటికి వచ్చిన తరువాత, ముందుగా స్నానం చేసి, బట్టలు మార్చుకో మని చెప్పాలి.కాసేపు మీ పాప/బాబుతో ఫ్రెండ్లీగా మాట్లా డండి.ఆ



రోజు స్కూలులో ఏ టీచర్ ఏం చెప్పారు అని అడు గుతూనే ఫ్రెండ్స్ సరదాగా ఏం మాట్లాడుకున్నారు అనేది ప్రేమగా వారి పక్కన కూర్చొని తెలుసుకోవాలి ఆరోజు పాఠ శాలలో ఏ సబ్జెక్ట్ లో హోంవ ర్క్ఇచ్చారో తెలుసుకోవాలి.
వారికి ఇష్టమైన సబ్జెక్టు హోంవ ర్క్ ముందుగా చేయమని చెప్పి అక్కడే ఉండి ఆ అంశా నికి సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానం రాబడుతూ ఉం డాలి.ఏదైనా సబ్జెక్టు కఠినంగా ఉందని గమనిస్తే పిల్లలను పక్కన కూర్చోబెట్టుకుని వివ రిస్తూ వారితో హోమ్ వర్క్ పూర్తి చేయించాలి.చదువులో వెనుకబడిన పిల్లలను అందరి ముందు హేళన చేయకుండా, ప్రయత్నిస్తే బాగా చదవగలవు అని ప్రోత్సహిస్తూ ఉండాలి.మీ పిల్లలు ఎవరెవరితో ఆడుకో వాలని ఇష్టపడుతున్నారో వారి ని మీరు గమనించాలి. ఎవరం టే భయపడుతున్నారో, అయి ష్టంగా ఉన్నారో అనునయంగా అడిగి తెలుసుకోవాలి.ఖాళీ సమయంలో పిల్లలకు చిన్న చిన్న కథలు, మీ కుటుంబంలో పెద్దల గొప్పతనం గురించి సర దాగా చెప్పాలి.మన పాఠశాల పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తుల అమ్మకాన్నీ
నిషేధించేట్టుగా చర్యలు తీసు కున్నాం.తల్లిదండ్రులుగా మీ రందరూ మీ పిల్లల ఆరోగ్యక రమైన భవిష్యత్తుకి తగు జాగ్ర త్తలుతీసుకోవాలి.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశా లలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేశాము. మాదకద్రవ్యాల వాడ కాన్ని అరికట్టడానికి కృషి చేస్తు న్నాం.తల్లిదండ్రులు కానీ, ఇంట్లో వాళు కానీ పిల్లలను దుకాణాలకు పంపించి సిగరెట్లు, బీడీలు, చుట్టలు, గుట్కాలు, మద్యం లాంటివి తెప్పించకూడదు, కొనుగోలు' చేయించకూడదు.వారి ఎదురు గా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. మిమ్మల్ని చూసి వారు రహస్యంగా పొగాకు, మద్యం సేవించాలని ఆశపడి వాటికి బానిసలయ్యే అవకాశం ఉంది.మీ పిల్లల ప్రవర్తనని తరచూ గమనించాలి. వారు ఎవరితో స్నేహం చేస్తున్నారో తెలుసుకోవాలి. వారి నాలుక, కళ్ళు, నడకని నిరంతరం పరిశీ లించాలి మాట వినకుండా బయటకెళ్లి ఎవరితోనైనా ఆడు కుంటానని మొండి పట్టు పడు తుంటే, ఆ పిల్లలు ఎవరో? వారికి చెడు అలవాట్లు ఉన్నా యా? వారి కుటుంబ నేపథ్యం ఏమిటో కూడా గమనించాలి. మీ పిల్లలు తరచుగా కోపం, ఆందోళనకు గురి అవుతుంటే వాటికి గల కారణాలను తెలుసుకుని వారి తో ప్రేమగా మాట్లాడాలి. అప్పు డప్పుడూ పిల్లల ఒంటి మీద గాయాలు, ఇంజక్షన్ వేసిన గుర్తులు ఏమైనా ఉన్నాయేమో పరిశీలించాలి.శారీరక అనారో గ్యానికి గురవుతుంటే తేలికగా తీసుకోకుండా పిల్లలతో మాట్లా డి సరైన వైద్యం చేయించాలి. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, విద్య విలువ తెలిసేలా మీ పిల్లలకు వివరించండి.తరచుగా పాఠ శాలకు వచ్చి ఉపాధ్యాయు లతో మాట్లాడి మీ పిల్లల ప్రగతి గురించి తెలుసుకోవాలి.అమ్మా నాన్నలు పిల్లలకు మంచీ-చెడు అర్థమయ్యేలా వివరించాలి. చిన్న చిన్న తప్పులు చేసిన ప్పుడు



కోప్పడకుండా వారికి అర్థమయ్యేలా చెప్పాలి. సున్ని తంగా మందలిస్తూనే, స్నేహి తులుగా ఉండాలి. అప్పుడే వాళ్ళలో ఆత్మస్థైర్యం పెరుగు తుంది. ఆనందంగా చదువుకో గలుగుతారు.విద్యార్థులకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఈ రోజుల్లో పిల్లల అభివృద్ధి గురించి మాట్లాడే టప్పుడు మనం ఎక్కువగా వారి చదువు, మార్కులు, శారీరక ఆరోగ్యం గురించి ఆలోచిస్తాం. మానసిక ఆరో గ్యం గురించి ఎన్నడూ ఆలో చించం.కానీ మానసిక ఎదుగు దల, మానసిక ఆనందం, విద్యార్థులు చదువులో, క్రీడల్లో, వివిధ రంగాలలో రాణించడానికి ఎంతో అవ సరం. జీవితంలో ఉన్నత స్థాయికి చేరడానికి ఉపయోగ పడుతుంది.అందుకే పిల్లల్ల కు శారీరక ఆరోగ్యంతో పాటు మా నసిక ఆరోగ్యం ముఖ్యం.మం చిమానసిక స్థితి ఉండడం వల్ల విద్యార్థి ప్రవర్తన, చదువు, ఇత రులతో కలసిపోవడం,వ్యక్తిత్వ వికాసం మొదలైనవన్నీ మెరు గవుతాయి.ఒత్తిడి, ఆందోళన, భయాలు వంటి సమస్యలు ఎక్కువైతే పిల్లలు చదువుపై దృష్టిపెట్టలేరు.అలాంటి సంద ర్భాల్లో వారు రోజువారీ పనుల నూ సరిగ్గా చేయలేక పోతారు. ఈ అంశాన్ని ప్రాముఖ్యంగా తీసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్ట మొదటిసారిగా పాఠశాలల్లో మానసిక ఆరోగ్య కౌన్సి లర్ల ( మానసిక ఆరోగ్య కౌన్సె లర్లు)ను నియమించి చరిత్ర సృష్టించింది.ఈ కౌన్సిలర్లు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థులతో చర్చించి, వారి భావో ద్వేగ, మానసిక సమస్యలను తెలుసుకుని, వారి భావోద్వేగ, మానసిక సమస్యలకు మార్గని ర్దేశం చేస్తున్నారు. ఇది పిల్లల మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుంది.పిల్లలలో స్వీయ అవగాహన (స్వీయ అవగాహన) పెరగాలి. తమ భావాలు, ఆలోచనలను అర్థం చేసుకోవడంవల్ల వారు మానసి కంగా ఎదుగుతారు.ఈ ఆధు నిక జీవన శైలిలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో పిల్లలకు చిన్నప్పటినుంచే నేర్పాలి. చదువు, క్రీడలు, కళలు, నాయకత్వం వంటి ఏ రంగం లో ఎదగాలన్నా, మాన సిక ధైర్యం కలిగి ఉండాలి. పిల్లల తో రోజూ సమయాన్ని గడిపితే వారు మానసికంగా తల్లిదం డ్రులకు దగ్గరవుతారు. వారి సమస్యలని, ఆనందాన్ని స్నేహంగా పంచుకుంటారు. ఈ సందర్భంగా తల్లితండ్రులకు వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కొయ్య నానాజీ ప్రధానోపాధ్యాయులు కే ఎస్ సి హెచ్ సాయిరాం గ్రామసర్పంచ్ ఆరేటి.వెంకట సత్య వీరాస్వామి నాయుడు జడ్పిటిసి కాండ్రేగుల నరసిం హారావు ఎంపీటీసీ వీర వెంకట సుబ్రహ్మణ్యం జక్కంపూడి సతీష్ కొట్టు త్రినాథ్ ఎం కన్యా కుమారి పాఠశాల ఉపాధ్యా యులు మరియు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు మరి యు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పండగలా మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్...

### -విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు....-ఉపాధ్యాయులు ప్రసాద్, సుధాకర్



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉపాధ్యాయులు ప్రసాద్ ఆకాంక్షించారు. మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్ గురువారం మర్రిపాడు ఎస్సీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రసాద్, కటారి సుధాకర్ ఆధ్వర్యంలో కన్నుల పండుగలా సాగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో పాటు ప్రజలు రావడంతో పాఠశాలల్లో సందడి నెలకొంది. ముగ్గులతో అలంకరించిన పాఠశాల ఆవరణంలోనికి ముందుగా తల్లిదండ్రులకు పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం అనంతరం సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ అన్నింటిలో కన్నా విద్య ఎంతో గొప్పదని అలాంటి విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్‌ను అందించవచ్చునన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగానే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో కలిసి ఇలాంటి సమావేశాలను నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రద్ధగా చదివించాలని సూచించారు. కార్యక్రమం లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా గాంధీ కాలేజీలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం

అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : మర్రిపాడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ కాలేజీలో జరిగిన పేరెంట్స్ డే సందర్భంగా ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు మర్రిపాడు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దేవరాల గంగాధర్ యాదవ్ భీమవరం సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి మర్రిపాడు మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల కోసం చేస్తున్న సంక్షేమాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. పేరెంట్స్ డే సందర్భంగా కాలేజీ సిబ్బంది ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు గంగినేని చంద్రబాబు నాయుడు జి రవీంద్ర రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి నారాయణరెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పి పోలయ్య కస్తూర్బా కాలేజ్ చైర్మన్, కాలేజీ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## అల్లి పూడి కేజీబీవీ పాఠశాల మరియు కాలేజీ లలో మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా..... ఎస్ ఓ రాజేశ్వరి.





అక్షర విజేత కోటనందూరు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కెజీబీవీ అల్లిపూడి నందు నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నకు 168 మంది పేరెంట్స్ హాజరైనారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనముగా గురువారం జరిగినది. కేజీబీవీ పాఠశాల ఎస్ఎంసి కమిటీ, మరియు ఎస్. ఓ. రాజేశ్వరి ఆధ్వర్యంలోమెగాపేరెంట్స్ డే వేడుకలు ఘనముగా జరిగాయి.కార్యక్రమంలో భాగం గా పాఠశాల అంతా మామిడి తోరణాలు తో తల్లితండ్రులను ఆహ్వారం సెల్ఫీ ఫోటో ఫ్రేమ్స్ రంగోలి, మ్యూజికల్ చైర్ గేమ్స్ నిర్వహించి బహుమతులను ఇవ్వడం జరిగినది. అలాగే 2024ు25 సంవత్సరం స్కూల్ %ు% కళాశాల టాపర్స్ ను పేరెంట్స్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఆర్ ఐ, వీఆర్వో, డిప్యూటీ ఎంపీడీవో, సెక్రెటరీ, నాయకులు బుల్లిబాబు, మాజీ ఎంపీటీసీ శ్రీను, గోపి, సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు,తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలోనే ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు

### ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించిన కూటమి నాయకులు

### సంక్షేమం అంటే ఏంటో చేతలతో చేసి చూపించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది

### పథకాలు అమలుపట్ల ప్రజలు సంతోషం

అక్షర విజేత మంగళగిరి:
కూటమిపాలనలోనే ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని 14వ వార్డులో జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు లో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను అభివృద్ధిని ప్రతి గడపకు వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, గుంటూరు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ ట్రస్ట్ బోర్డు నెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, ప్రజలకు అందిస్తూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజానీకానికి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, గుంటూరు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ ట్రస్ట్ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే పరమావధిగా పనిచేస్తుందని వారు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే సంక్షేమ పథకాలు అమలు జరిపి మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వాన్ని నిరూపించిందని కొనియాడారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను పెంచి ప్రజలలో మరింత నమ్మకం సాధించిందని వారు అన్నారు. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని తెలిపారు. పలువురు మహిళలతో పథకాలు అమలు తీరు గురించి అడిగి తెలుసుకున్నానని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయని వారు ఆనందం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా వేల కోట్ల రూపాయలను సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో విద్యా శాఖలో నూతన సంస్కరణలను తీసుకువచ్చారని ఆయన అన్నారు. దీని ఫలితంగానే ప్రభుత్వ స్కూల్లో ఉత్తీర్ణత శాతం పెరిగిందని పేర్కొన్నారు. ప్రజలందరూ కూటమి ప్రభుత్వం పనితీరుతో హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ముందుకు వెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, పట్టణ



అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు గౌడ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శేషగిరిరావు, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ వింజమూరి ఆషాబాల, వార్డు అధ్యక్షులు కొల్లి వేణుబాబు, ప్రధాన కార్యదర్శి వెనిగళ్ళ భద్రయ్య, బూతు ఇంచార్జ్ ఆకురాతి లక్ష్మణ్, కమిటీ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏక లవ్య పాఠశాలలో ఘనంగా మెగా టీచర్స్ మీటింగ్

### -విద్య తల్లి దండ్రుల పాత్ర కీలకం-వైస్ చైర్మన్ దీసరి దేముడమ్మ

అక్షర విజేత, అనంతగిరి:
అల్లూరి జిల్లా అనంతగిరి ఏక లవ్య పాఠశాలలో తల్లి దండ్రులు అలాగే ఉపాధ్యాయుల ఆత్మ య సమావేశం,లో పాఠశాల వైస్ చైర్మన్ దీసరి దేముడమ్మ మాట్లాడుతూ పిల్లలు చెడు అలవాటు ఏమైనా ఉంటే ఆ అలవాటు పిల్లలకు చేయించకూడదు సిగరెట్ కానీ బీడీ కానీ మందు కానీ తాగకూడదని తల్లి దండ్రులు ఆలా చేయటం వలన పిల్లలు కూడ నేర్చుకుంటారని ఆత్మీయ సమావేశం కొనియాడారు. బంగారు భవిష్యత్తు కోసం బడి వైపు ఒక అడుగు వేస్తున్న ప్రభుత్వంకి కి ముందుగా హార్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ఉన్న సమస్య వష్ రూమ్ బాగులేవు అన్ని స్కూల్ పరిధిలో ఉన్న చుట్టు పక్కల కూడ పరిశుభ్రత ఉంచాలని జూన్ జులై నెలలులో సీజనల్ వారి కావున శుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ దృష్టిలో తీసుకెళ్లటం జరిగింది. అలాగే పాఠశాల అంకిత భావం తో పనిచేయాలని విద్య ప్రమాణలు మెరుగు పరచి కృషి చేయాలని మా తల్లి దండ్రులు నుంచి మీ సహకరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏక లవ్య స్కూల్ ప్రిన్సిపాల్ సన్యాసి నాయుడు, స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.మూర్తి,వైస్ ప్రిన్సిపాల్ మోహన్ నాయక్, తిరుపతి రావు, వెంకట రావు,పాఠశాల సిబ్బంది పాఠశాల చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ డి. దేముడమ్మ పిల్లలు తల్లీ దండ్రులు తదితరులు పాల్గోన్నారు.



# కోట్నాపల్లి దోపిడి పై సీబీఐ దర్యాప్తు చేపట్టాలి.!

## -కారకులైన అధికారులను కఠినంగా శిక్షించాలి.!- ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్.





అక్షర విజేత,అల్లూరి జిల్లా,హుకుంపేట:
హుకుంపేట మండలం కొట్నాపల్లి నల్లరాయి క్వారీ అనుమతులు వాటి నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు.ప్రలోభాలకు లొంగిపోయిన అధికారులు తప్పుడు నివేదికలు సృష్టించి అనుమతులు మంజూరు చేయించారు. దాని ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారాయి.
వీటిపై సీబీఐ సమగ్ర విచారణ చేపట్టాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉప అధ్యక్షులు టి. క్రిష్ణరావు పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్నాపల్లి లో క్వారీ నిర్మాణం పై పిసా గ్రామ సభ తీర్మానం లేనందున,ఆదివాసీ గిరిజన సంఘం గతంలో తీవ్రస్థాయిలో వ్యతిరేకించినట్లు వారు గుర్తు చేశారు.
అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్,స్థానిక ఐటిడిఎ పి ఓ మరియు సబ్ కలెక్టర్ కల్పించుకొని ఈ క్వారీ ఏర్పాటు అభివృద్ధిలో భాగమని,%చీఎ జు% 516 రోడ్డు నిర్మాణం కోసం క్వారీ ఏర్పాటు జరుగుతుందనీ, క్వారీ ప్రభావిత గ్రామల ప్రజలకు,గిరిజన సంఘం నాయకులకు తెలియజేసినట్టు వారు పేర్కొన్నారు.
అప్పటి అధికారులు పరిమితులతో కూడిన అనుమతులు జారీ చేసినట్టు వారు తెలిపారు.వాటిని ఆసరగా చేసుకొని క్వారి యజమానులు అనుమతులు ముగిసినప్పటికీ అధికారులకు నెలవారీ మామూళ్లు ముట్టజేపి క్వారీ యధావిధిగా నిర్వహిస్తూ భారీ ఎత్తున దోపిడికి పాల్పడుతున్నారు.తక్షణమే సిబిఐ విచారణ జరపాలని లోపాయికార ఒప్పందం కుదుర్చుకోన్న సంబంధిత అధికారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. క్వారీ ప్రభావిత బాధిత ప్రజలు గత నెల రోజులుగా చేపడుతున్న ఆందోళనలకు ఎట్టకేలకు స్పందించిన రెవెన్యు అధికారులు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.క్వారీ శాశ్వతంగా మూసివేయాలి!




క్వారీ వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని రెవెన్యూ అధికారులే ప్రజలను ఇప్పించాలి! క్వారీ ఎగ్రిమెంట్ ప్రకారం పంచాయితీకి చెల్లించాల్సిన డబ్బు తక్షణమే చెల్లించాలి!ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘించి నిర్వహించిన అక్రమ మైనింగ్ పై ప్రశ్నించిన బాధితులపైనా,వాటిని నిజాయితీగా భాహ్యప్రపంచానికి తెలిలజేసిన మీడియా ప్రతినిధులు పైనా బనాయించి అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు!

# జెడ్.పి.హెచ్.స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే వేడుకలు.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరులో జెడ్.పి. హెచ్ స్కూల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా గురువారం



జరిగినవి.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ చందక శ్రీను, ప్రధానోపాధ్యాయుడు హెచ్ కె ఎస్ ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ వేడుకలు ఘనముగా జరిగినవి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ పోతల సూరిబాబు ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సామినీడు కృష్ణార్జునుడు, జనసేన నాయకుడు పెన్నుముచ్చు ప్రవీణ్ లు హాజరయ్యారు. వందేమాతరం గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు మంచి ప్రణాళిక వేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సోషల్ మీడియా నూతన టెక్నాలజీని జోడించి మంచి విద్య విధానం అభివృద్ధి చెందిన ఈ రోజులలో మంచి నైపుణ్యాభివృద్ధిలో తో కూడిన విద్యా విధానం తీసుకురావాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో అర్హత లేని ఉపాధ్యాయుల విద్య కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయుల విద్యా బోధన గొప్పదని, పిల్లలకు కావలసిన కార్పొరేట్ స్థాయిని మించి అన్ని వసతులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని అన్నారు.
గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో మండల స్థాయి ర్యాంకులు సాధించిన లంక పూర్ణిమ మరొక విద్యార్థినికి షైనింగ్ స్టార్ అవార్డులు రావడం, త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించడం గొప్ప పరిణామాలను వీరికి జ్ఞాపికలు నగదు బహుమతులు అందజేసి సత్కరించారు. అనంతరం విద్యార్థులచే తల్లిదండ్రులకు పాదాభివందనం చేయించారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు రాజకీయ ప్రముఖుల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.
ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బోడపాటి సత్యనారాయణ, పంపనబోయిన శివన్నారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, అంకారెడ్డి వెంకటరమణ, జనసేన నాయకుడు అల్లు రాజబాబు, కడితి నూకరాజు, ఎన్.జాన్ విక్టర్, ఎన్ పెద సత్యనారాయణ, పంపనబోయిన లోవరాజు, పల్లా రామకృష్ణ, బి విక్టోరియా రాణి, విద్యార్థుల







తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు ఆదర్శనీయం

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: నేటి విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందిస్తూ టి బి ఆర్ సైనిక్ స్కూల్ పాటిస్తున్న విద్యా ప్రమాణాలు రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తాయని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపురం లోని టిబిఆర్ సైనిక్ స్కూల్లో గురు పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు ఎన్డీఏ, ఎస్ ఎస్ బి, అగ్ని వీర్ వంటి జాతీయస్థాయి సంస్థల్లో శిక్షణ ఇప్పించి దేశ భద్రతలో సైనిక్ స్కూల్ పోషిస్తుంది అన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల కమిటీ వలన వారి మధ్య అర్థవంతమైన చర్చలు కొనసాగి విద్యార్థిని అభివృద్ధికి మరింత దోహదం చేకూరుతుందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి , భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ టిబిఆర్ సంస్థల చైర్మన్ తన బుద్ధి భోగేశ్వర రావు దూర దృష్టితో ఏర్పాటు చేసిన సైనిక్ స్కూల్ విద్యారంగంలోనే తనదైన ప్రత్యేకముద్ర వేసుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్యను అందజేస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల ప్రగతి విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, శారీరక శిక్షణ, ఎన్ డి ఏ లక్షలతో పాఠశాల అభివృద్ధి మొదలైన



అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి, కరస్పాండెంట్ పద్మావతి, సీఈవో రవి కిరణ్, ప్రిన్సిపాల్ కళ్యాణి , అధ్యాపక బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ మీటింగ్ ను ఘనంగా సెలబ్రేషన్ చేసిన ప్రభుత్వం జూనియర్ కళాశాల సిబ్బందులు

అక్షర విజేత రావులపాలెం
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలం లో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మెగా పేరెంట్స్ మీట్ లో ఆయన పాల్గొన్నారు. భావి భారత పౌరుల భవిష్యత్తు బాగుండాలంటే విద్యే పునాదిగా నిలుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్యపరంగా సమూలమైన మార్పులు ప్రారంభమయ్యాయనడానికి ఈ మెగా పేరెంట్ మీట్ ఒక ఉదాహరణని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించినట్లు తెలిపారు. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద విద్యార్థులకు అందించనున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల ప్రదర్శనను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఆకుల రామకృష్ణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
చిన్నారులతో ముచ్చటించిన బండారు
సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఖండ్రిగలో పర్యటించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక మండల పరిషత్ యుపీ పాఠశాలలో జరుగుతున్న మెగా పేరెంట్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే బండారు ఆనందాన్ని వ్యక్తం చేసారు.అనంతరం విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు.





# శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో ఘనంగా పేరెంట్, టీచర్ సమావేశాలు

అక్షర విజేత,ప్యాపిలి:
తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాల ల్లో మెగా పేరెంట్, టీచర్ సమావేశాలను ఏర్పాటు చేసిందని డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరావు యాదవ్, మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు, మైనారిటీ నాయకులు ఖాజా పీర్ ,మండల విద్యాధికారి వెంకటేష్ నాయక్,గ్రామపంచాయతీ ఈఓ శివకుమార్ గౌడ్ లు అన్నారు.గురువారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరెస్పాండంట్ జ్యోతి ఆధ్వర్యంలో మెగా పేరెంట్ టీచర్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య అవగాహన పెరిగితేనే విద్యార్థుల కు ఉజ్వల భవిషత్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర ఎస్టి సెల్ అధికార ప్రతినిధి పెనుబడి మధు కుమార్,టిడిపి సీనియర్ నాయకులు కొంగనపల్లె మధు,పుల్లాసి దస్తగిరి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు



అక్షర విజేత,ప్యాపిలి: హుస్సేనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు అన్వర్ భాషా అధ్యక్షతన ఉపాధ్యాయ తల్లిదండ్రుల సమావేశం చాలా ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమం నందు ఉమ్మడి కర్నూలు జిల్లా డిసియమ్ఏస్ చైర్మన్ మరియు పూర్వ విద్యార్థుల సంఘం గౌరవాధ్యక్షులైన వై నాగేశ్వరరావు యాదవ్, ప్రగతిశీల గాయకులు మరియు సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులైన లెనిన్ బాబు, హెచ్ఓఎస్ఏ వ్యవస్థాపకులు అయిన న్యాయవాది నాగభూషణం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకుంటూ, పెద్దలను గౌరవిస్తూ, ప్రకృతిని సంరక్షిస్తూ అభివృద్ధి పథంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను 1981 1982 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు హెచ్ఓఎస్ఏ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, 1981 1982 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ,ఎస్ఎంసి చైర్మన్ రవి ,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : మండల కేంద్రమైన మర్రిపాడు బస్టాండ్ సెంటర్ లో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా, ముందుగా అభయాంజనేయ స్వామి ఆలయంలో మండల టిడిపి నాయకులు మంత్రి ఆనం పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం మర్రిపాడు బాలికల వసతి గృహము లో ఉన్న బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు దేవరాల గంగాధర్, ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్దన్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ , కోనంకి శ్రీనివాసులు నాయుడు, మాజీ సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, మధుసూదన్ రెడ్డి,
మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

# గురువు ప్రాముఖ్యతను గుర్తించండి



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తల్లిదండ్రులు జన్మనిస్తే గురువు జ్ఞానాన్ని ప్రసాదించి జీవితాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దుతారని ఆ గురువు యొక్క ప్రాముఖ్యత ను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని భారతీయ జనతా పార్టీ పశ్చిమగోదావరి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు కోరారు. గురుపౌర్ణమి సందర్భంగా తాడేపల్లిగూడెం మండలం పడాల్లోని బోదానంద ఆశ్రమంలో అవధూత సరస్వతి గురువు ను ఆయన గురువారం సత్కరించారు. ఈ కార్యక్రమానికి బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీను అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గట్టెం మాణిక్యాలరావు, కంచుమర్తి నాగేశ్వరరావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గరగ ప్రసాద్, రెడ్డి వెంకటలక్ష్మి, రామ గాని సత్యనారాయణ, కంచర్ల రాజా, పచ్చ గోపాలకృష్ణ, తాము రా డ చిన్న పాల్గొన్నారు.



# లేబర్ కోడ్‌లు రద్దు చేసేవరకూ పోరాటం !

## ఎఐటియుసి నేతల పిలుపు!

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరోబీ కార్మిక హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేవరకూ కార్మికవర్గం పోరాటం కొనసాగిస్తుందని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ స్పష్టం చేశారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం తాడేపల్లిగూడెంలో ఎఐటియుసి అనుబంధ కార్మిక సంఘాల సభ్యులు సమ్మెలో పాల్గొని పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు ఎస్వీ రంగారావు సెంటర్ లో బహిరంగ సభ నిర్వహించారు.

ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న డి.సోమసుందర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి సార్వత్రిక సమ్మెలో దాదాపు ముప్పై కోట్లమంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారని తెలిపారు. బ్రిటిష్ కాలంలోనే ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. కార్మికులను వెట్టి చాకిరీ చేయించే విధానాలు అమలు చేయడం దుర్మార్గమ న్నారు. కార్మిక సంక్షేమ చట్టాలను కఠినంగా అమలు చేయడం, ఉల్లంఘించిన వారిని శిక్షించడం కార్మిక శాఖ బాధ్యత కాగా, ప్రస్తుతం కార్మికశాఖను సంక్షేమశాఖగా మార్చారని, దాంతో కార్మికులకు న్యాయం జరగడం లేదంటే ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్తితులను మరింతగా దిగజార్చే విధంగా లేబర్ కోడ్ లు ఉన్నాయని, వాటిని రద్దు చేసేవరకూ పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కనీస వేతనం 35 వేలు, కనీస పింఛను 7 వేల రూపాయలు , సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయడం, వంటి డిమాండ్లపై పోరాటం కొనసాగుతుందని అన్నారు.

ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ లేబర్




కోడ్ లు పార్లమెంటులో ఆమోదం పొంది, రాష్ట్రపతి ముద్ర కూడా వేయించుకున్నాయని, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు వరుసగా అమలు ప్రారంభిస్తున్నాయని, అందులో భాగమే మన రాష్ట్రంలో పది గంటల పనిదినమని అన్నారు. లేబర్ కోడ్ లు అన్నీ యధాతథంగా అమలు చేస్తే కేజీఎఫ్ సినిమాలో వెట్టి కార్మికుల మాదిరి తయారవుతామని హెచ్చరించారు.

సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్ కంపెనీల బానిసలుగా మార్చే ప్రయత్నాలను ప్రతిఘటించి పోరాడాలని పిలుపు ఇచ్చారు. సంపద సృష్టించే కార్మికులకు , వారి శ్రమకు గౌరవం ఇవ్వని పాలకవర్గాలను గద్దె దించాల న్నారు. రాష్ట్రంలో కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పథకాలు వెంటనే అమలు చేయాలని కోరారు.

జిల్లా రైతుసంఘం నాయకులు బండారు శ్రీనివాస్, ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి అత్తిలి బాబీ, మానవ హక్కుల వేదిక నాయకులు మెరిపో జాన్ రాజు మాట్లాడారు.

అనంతరం వందలాది మంది కార్మికులు పట్టణ ప్రధానవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఎస్వీ రంగారావు సెంటర్ నుండి బయలుదేరిన ర్యాలీ గొల్లగూడెం, ఆర్టీసీ డిపో, తాలుకా ఆఫీసు కూడలి, ఎన్టీయార్ చౌక్ , ఓవర్ బ్రిడ్జి మీదుగా పోలీస్ ఐలాండ్ వరకూ కొనసాగింది.

కార్యక్రమానికి ఎఐటియుసి ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మీనారాయణ, భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, జిల్లా నాయకులు అంకం భాస్కరరావు, మెండెం జేమ్స్, కోడె సాయి బాలాజీ, ఏరియా గౌరవాధ్యక్షుడు బోడపాటి నాగేశ్వరరావు, పెరికె శివరామ కృష్ణ , వివిధ అనుబంధ సంఘాల నాయకులు కొడమంచిలి చంద్రరావు, మార్లపూడి కాటమరాజు, ఉప్పాటి నాగరాజు, మండేల్లి రామకృష్ణ, అల్లం వీర వెంకట లక్ష్మి, తాడికొండ కనక మహాలక్ష్మి, మండేల్లి జయసుధ, చాపల సావిత్రి, మండేల్లి అంజి, సత్తిశెట్టి అప్పలరాజు, కర్రి వీర వెంకట సత్యనారాయణ, సారిపల్లి




అప్పన్న, యాలం నర్సన్న, తాడేపల్లి వెంకటేష్, కుంచె ఏడుకొండలు, పాతాళ నాగేశ్వరరావు, గాది శ్రీనివాస్, వెంకటరెడ్డి, మాదాసు సత్య నారాయణ, జయరాజు, యాండ్రపు ఆంజనేయులు, మేళం నాగేశ్వరరావు, విజయకుమార్, ప్రసాద్ అంబేద్కర్, నానీ, సాగర్ బాబు, కుమారి, సత్తిబాబు, వాణి, నాయకత్వం వహించారు.

# విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతా

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: విద్య అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతా నని తాడేపల్లిగూడెం



శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని తేతలి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయత సమావేశంలో ఆయన పాల్గొన్నారు. చదువుకునే విద్యార్థులకు విద్య తో పాటుగా వారికి అవసరమైన అన్ని సదుపాయాలను కూటమి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి ప్రతి ఒక్కరికి తల్లి కి వందనం పథకాన్ని అమలు చేశామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల భవిష్యత్తు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారని మెరిగిన విద్యను అభ్యసించేలా ఆయన చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలా కాకుండా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం అందజేసి తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. తల్లిదండ్రులకు భారంగాకుండా ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో అందించే కిట్లలో పుస్తకాలతో పాటు బెల్టు, బూట్లు కూడా అందజేస్తోందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం అహర్నిశలు ఆలోచిస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడంలో దాతలు ముందుకు రావడం హర్షనియమన్నారు. ప్రధానోపాధ్యాయులు మైనం సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాఠశాల నివేదికను సమర్పించారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు వివిధ



పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఖతీర్ కౌసర్ భాను, ఎంఈఓ లు హనుమ, జ్యోతి, ఎంపీడీవో విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, పైబోయిన రఘు, పైబోయిన వెంకటరామయ్య, వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, ఎన్ వి సత్యనారాయణ, టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యలను తెలిపారు.

అక్షర విజేత మంగళగిరి:
వారి నుంచి అర్జీలను ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (%ూాామీా×ణజ%) చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు స్వీకరించారు. వెంటనే వారి సమస్యలపై స్పందిస్తూ ఆయా జిల్లాల అధికార ప్రతినిధులతో,చర్చించి. సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ ఎం.నాగలక్ష్మి, తాడేపల్లి మండల






అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, %మీవీజ% కార్యదర్శి %డ% మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరుమలశెట్టి మురళీకృష్ణ, జనసేన నాయకులు నారాయణ గౌడ్, లీగల్ సెల్ ప్రతినిధి బి.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించిన ప్రగతి స్కూల్

**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా తీసుకున్న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను**

అక్షర విజేత రావులపాలెం

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,కొత్తపేట నియోజకవర్గ మండల కేంద్రమైన రావులపాలెం గ్రామంలో విద్యార్థులకు అత్యంత ఉత్తమ శిక్షణ అందిస్తూ నిత్యం తల్లి తండ్రులకు పిల్లల విద్య గురించి తెలియజేస్తూ మంచి విద్యాసంస్థ గా తల్లి తండ్రుల మన్ననలు పొందుతున్న ప్రగతి




స్కూల్ యాజమాన్యం మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ను కండక్ట్ చేసి విద్యార్థుల యొక్క చదువు గురించి వారి ప్రవర్తన పై పలు విషయాలను తల్లిదండ్రులు తో చర్చించామని ప్రగతి స్కూల్ రావులపాలెం ప్రధానోపాధ్యాయులు గుత్తుల చంద్రశేఖర్ మీడియా కు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు వారి తల్లి తండ్రులు,ఉపాధ్యాయిని,ఉపాద్యాయులు,రావులపాలెం సచివాలయం సిబ్బంది ఎస్.అనిత,ఎస్ రత్న కిరణ్ పాల్గొన్నారు.



## పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే విద్యాశాఖ బాధ్యతను నారా లోకేష్ ఏరికోరి తీసుకున్నారు.

**-కుటుంబం లో ప్రతి ఒక్కరూ చదుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకాన్ని అందరికీ వర్తింప చేస్తున్నారు**

**-పెదవడ్లపూడి జడ్.పి.హెచ్.ఎస్ లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్**

అక్షర విజేత పెదవడ్లపూడి:

మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ లో గురువారం జరిగిన మెగా పేరెంట్ టీచర్ సమావేశం లో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పాల్గొన్నారు,పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను నారా లోకేష్ ఏరికోరి తీసుకున్నారని,ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ ఈ పథకాన్ని అందించి నారా లోకేష్ ఆ కుటుంబాల్లో వెలుగులు నింపారని,ప్రతి ఒక్కరూ చదుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకాన్ని నారా లోకేష్ అందరికీ వర్తింపచేశారన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ళ కు ధీటుగా తీర్చిదిద్దటమే నారా లోకేష్ లక్ష్యమని తెలిపారు,మెగా పేరెంట్ టీచర్ సమావేశం సందర్భంగా నారా లోకేష్ విద్యార్థినీ విద్యార్థులకు నారా లోకేష్ పంపిన నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ మంగళగిరి కాన్స్టెన్సీ స్పెషల్ ఆఫీసర్ జీవీఎస్సార్ ప్రసాద్, మంగళగిరి ఎంపీడీవో సుగుణమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, అన్నే చంద్రశేఖర్,యేమినేని సుధాకర్, బొర్రా శ్రీకాంత్, కొప్పాక ఓంకార్ తదితరులు పాల్గొన్నారు



## సిపిఐ 14వ నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయండి

**-సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు....**

రిపోర్టర్ జులై..10

పత్తికొండ:ఈనెల 12న పత్తికొండ లో జరిగే సిపిఐ 14 వ నియోజకవర్గ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గం లో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ అనేక ప్రజా ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ నేతృత్వంలో భూ పోరాటాలు చేపట్టి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు చేపట్టే సిపిఐ నియోజకవర్గ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య లు హాజరవుతారని, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, నాయకులు రంగన్న, నాగిరెడ్డి, సిద్ధ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.